TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 03 | సంచిక : 09 | బుధవారం 26 - 03 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-

## 14 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఘట్కేసర్ పై ఓవర్ ఎట్టకేలకు నిధులు మంజూరు



**జనం వెలుగు, హైదరాబాద్:–** గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాజ్యాంగ విలువలు కాపాడుదాం



### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో సన్నాహక సమావేశం

**జనంవెలుగు, డొంకేశ్వర్:–** డొంకేశ్వరం మండలం నూత్పల్లి గ్రామంలోని గురడి సంఘంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంచా రెడ్డి అధ్యక్షత వహించగా, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సామాజిక సమానతా స్ఫూర్తిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు రాజ్యాంగ ప్రాముఖ్యతను అవగాహన కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గంగా రెడ్డి, ఇంద్రుడు, లిఫ్ట్ చైర్మెన్ భోజరెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రవంతి, గణేష్, గంగాధర్, ఫరీద్ తదితర నాయకులతో పాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ వీరుల నాయకుల చరిత్ర బయటకు తీయాలి

**జనం వెలుగు, హైదరాబాద్:–** బేగంపేట్ లోని హెూటల్ టూరిజం ప్లాజా లో జరిగిన బీసీ కోర్ కమిటీ మీట్ కార్యక్రమలో బీసీ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీసీ జేఏసీ చీఫ్ కో ఆర్డినేటర్ గా సూదగాని హరిశంకర్ గౌడ్ ఎన్నికయ్యారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూన్యూస్ పేపర్ లల్లో సగం పేజీ బీసీలది అయినప్పుడు రాజ్యాధికారం వస్తది. అందరిని కలుపుకొని పోవాలి. మండలిలో బీసీ ల గురించి మాట్లాసుతుంటే బీసీ సభ్యులు వెళ్లిపోయారు. ఓసి లు అభినందించారు. కానీ వాళ్ళ లోపల ఉండేది వేరు. జేయన్ టియు ప్రొఫెసర్ కు అన్యాయం జరిగింది బీసీ తో మాట్లాడితే ఫోన్ ఎత్తలే. ప్రసన్న హరికృష్ణ కు మద్దత్తు తెలిపితే సస్పెండ్ చేశారు. బీసీ ల కోసం కమిట్మెంట్ తో వచ్చిన. నా పిల్లలమీద ఒట్టు. మనమీద ఉన్న ప్రేమ ఓటుగా మారినప్పుడే ఫలితం ఉంటుంది. ఉద్యమాన్ని నిలబెట్టాలంటే పరిక్కంప ను కూడా కౌగిలించుకోవడానికి సిద్ధం. స్టేట్ చీఫ్ కో ఆర్డినేటర్ అయిన సూదగాని హరిశంకర్ గౌడ్ తెల్లప్పుడూ టైమ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి. అందరు సిద్ధంగా ఉండాలి. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ ఇదే ఫైనల్. బీసీ వీరుల నాయకుల చరిత్ర బయటకు తీయాలి. జిల్లాల కమిటీలు కూడా బలోపేతం చేయాలి. యూ ట్యూబ్ ఛానెల్ లకు వెళ్లి మాట్లాడండి. బీసీ వాదం బలపడాలి. మీడియాలో రోజు ఉండాలి. రేవంత్ రెడ్డి ఫోటో వేసి బీసీ రాజ్యాధికారం అని కొంతమంది సభ పెడుతున్నారు. అది మానుకోవాలి. సోషల్ మీడియాను విసతృతంగా వాడుకోవాలి. హరిశంకర్ గౌడ్ కు అందరు సహకరించాలి. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో పంజాల జైహింద్ గౌడ్ నవ సంఘర్షణ సమితి అల్ ఇండియా చైర్మన్,వి. ప్రకాష్, వట్టె జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, మాజీ ఎమ్ బీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజపతి, కొడెపాక కుమారస్వామి, తెలంగాణ విఠల్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ భాగయ్య, పొఫెసర్ శ్రీనివాస్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన ప్రెసిడెంట్,ప్రొఫెసర్ వెంకట రాజయ్య, ప్రసన్న హరికృష్ణ,, తమ్మడబోయిన అర్జున్, సయ్యద్ రఫీ, చెన్నోజు రవి కిరణ్, పర్వతం వెంకటేశ్వర్లు, తిరుమని నాగరాజు, వేములవాడ మధన్ మోహన చారి, ఎల్లబోయిన ఓదెలు యాదవ్, సుతారపు రంగన్న, బంధారపు నర్సయ్య గౌడ్, సిద్ధగోని సుదర్శన్, బడే సాబ్, మల్లిఖార్జున్, గోపి రజక, డాక్టర్ సాంబ శివ గౌడ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాఘవేంద్ర గౌడ్, రిటైర్డ్ డీఈఓ విజయ్ కుమార్,కోట్ల వాసుదేవ్, సింగారపు రవీందర్, బీ శంకర్ ఆరె కటిక, ప్రొఫెసర్ దేవల్ల సమ్మయ్య, శంకర్ పల్లి మధు, డీఎస్ చారి, భూసారపు శ్రీనివాస్, వడ్డేపల్లి మాధవ్ మేరు, వెంకటరమణ, నాగరాజు గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

## సురేఖను తప్పించి విజయశాంతికి కాంగ్రెస్‌లో సంచలనం..?

**జనం వెలుగు, హైదరాబాద్:–** తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు



ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

## శ్రీరాంసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేయండి

### శ్రీరాంసాగర్ నుండి బాసరకు బోటు నడపండి

**జనం వెలుగు, బాల్కొండ:–** ఉత్తర తెలంగాణాలో వెలసిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ఓ పర్యాటక కేంద్రంగా చే యాలని మాజి మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిశాస నసభలో మాట్లాడాడు. శ్రీరాంసాగర్ నుండి బాసర సరస్వతి పుణ్య క్షే త్రం వరకు శ్రీరాంసాగర్ జలాశయంలో బోటు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని దీంతో ఈ ప్రాంతమంతా పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన తెలిపాడు. 2024-25 బడ్జెటులో 620 కోట్లు కేటాయించారని, 2025-25 లో 800 కోట్లు పెట్టారని గత ఏడాది కేటాయించిన బడ్జెటులో ఎంత ఖర్చు చేశారని అసలు వాస్తవ ఆచరణలోకి రావడం లేదని ఆయన అన్నాడు. గతంలో నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని శ్రీరాంసాగర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే గతంలోనే ప్రతిపాదనలను ఇచ్చినామని ఆయన తెలిపాడు. బ్రాహ్మణ పరిషత్తును ఏర్పాటు చేసి వారి అభ్యున్నతి కోసం కేసిఆర్ 100 కోట్లను కేటాయించగా ఈ కాంగ్రెసు ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్తు కోసం నిధులను కేటాయించలేక పోయిందని ఆయన అన్నాడు. ఎక్సైజు శాఖకు గత ఏడాది 38 వేల



కోట్లు ఆదాయం టార్గెటు పెట్టుకున్నారని, ఈ ఏడాది 50 వేల కోట్లుగా పెట్టుకోవడం అంటే గతానికి కంటే 12 వేల కోట్ల ఆదాయం పెంచుకోవాలని ఈ ఆలోచనలో కాంగ్రెసు ప్రభుత్వం ఉందని ఆయన తెలిపాడు. గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో బెల్ట్ షాపులను తీసేస్తామని కాంగ్రెసు పార్టీ ప్రజలకు హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఆదాయం పెరగాలంటే ఎక్కువ మందు అమ్మాలని దీంతో బెల్టు షాపుల సంఖ్యను పెంచుకోవాలని కాంగ్రెసు ప్రభుత్వం చూస్తోందని ఆయన తెలిపాడు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం మంచిది కాదని, బెల్ట్ షాపులపై ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన అన్నాడు.

## డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..



**జనం వెలుగు, నిజామాబాద్:–** నిజామాబాద్ జిల్లా డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారు ప్రారంభించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ రాపెల్లి రాజలింగం వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో కలెక్టర్ గారికి వివరణ ఇచ్చారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు.వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల ఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గారు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు.ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు వాహనాలు రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు.ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.అనుకోకుండా జరిగిన ప్రమాదాల భారీ నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ఉపయోగపడుతుందని అన్నారు.వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డాడీస్ రోడ్ స్టిక్కర్ ను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బోధన్ టౌన్ డాడీస్ రోడ్ ఆప్ డిస్ట్రిబ్యూటర్ శ్రావణ్ పాల్గొన్నారు.

## న్యాయవాది హత్యపట్ల"బార్" నిరసన


### న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు డిమాండ్



**జనం వెలుగు, నిజామాబాద్:–** రంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాది ఎర్రబాపు హత్యను నిరసిస్తూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ తెలిపారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో మృతుడు ఎర్రబాపు నివాళి అర్పించి,కుటుంబ సభ్యులకు సంతాప సందేశం పంపినట్లు ఆయన తెలిపారు.హత్యకు నిరసనగా న్యాయస్థానాలలో కోర్టు విధులను దూరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎర్రబాపు హత్యపై సమగ్ర విచారణ జరిపి హంతకులను చట్టంముందు దోషులుగా నిలబెట్టాలని జగన్ కోరారు.దేశ,రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు హంతక ముఠాలచే హత్యలకు గురికావడం ఆవేదన కలిగిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. హత్యల పరంపర ఆగాలంటే న్యాయవాదుల రక్షణ చట్టం సమగ్రంగా తయారు చేయాల్సి ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో శాసనసభ లో ప్రవేశపెట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి చట్టరూపం దాల్చడానికి సహకరించాలని జగన్ కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావ్ ఉపాధ్యక్షులు పెండం రాజు దొంపల్ సురేష్ కార్యదర్శి ఏ దీపక్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ న్యాయవాదులు విఘ్నేష్ పడేగేల వెంకటేశ్వర్ బిట్లా రవి పిల్లి శ్రీకాంత్ ప్రీమ్ కుమార్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాంను సత్కరించిన ముంబైకర్లు

**జనం వెలుగు, నిజామాబాద్:–** తెలంగాణ జేఏసీ నేత, ఉద్యమకారుడు, ప్రొఫెసర్ కోదండరాం ను హైదరాబాద్, తార్నాకలో ముంబైకర్లు ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి విషయం విదితమే. మాల మహానాడు మహారాష్ట్ర అధ్యక్షులు



బత్తుల లింగం చేతుల మీదుగా కోదండరాంకు ముంబైకి చెందిన భవ్య, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లక్మ కైలాస్, కొండూరు గంగాధర్, స్థానిక మండల కోటేశ్వర్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ ఆర్.కె.నగర్, బర్రె రాజకుమార్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ ఆర్.కె నగర్ తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వర్ రావు కలిసిన వారిలో ఉన్నారు.